## ***జె.ఎన్.టి.యు.కె. - క్రెడిట్ విధానం*** :

ప్రపంచ ప్రఖ్యాత (యూనివర్సిటీ) విశ్వవిద్యాలయాలలోనూ, మనదేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాలయాలు అయిన ఐ.ఐ.టి. లలోనూ, ఎన్.ఐ.టి. లలోనూ, అవిభజిత జె.ఎన్.టి.యూ లోనూ, అనాదిగా ఉన్న క్రెడిట్ విద్యావ్యవస్థే ఇప్పుడు జె.ఎన్.టి.యు.కె లో కూడా కొనసాగుతోంది. జె.ఎన్.టి.యు - హైదారాబాద్, అనంతపురం, కాకినాడ మరియు ఫైన్ ఆర్ట్సుయూనివర్సిటీలు అదే సరళమైన క్రెడిట్ పద్ధతిని కొనసాగిస్తున్నాయి. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడటానికి, విద్యార్థి ఉన్నత విద్యాలయాల్లోనూ, ఫారిన్ యూనివర్సిటీలలోనూ ఉన్నత చదువులు చదవడానికి ఆయా సంస్థలు క్రెడిట్ విధానాన్ని మాత్రమే గుర్తిస్తున్నాయి. విద్యార్థికైనా ప్రపంచస్థాయిలో మంచి గుర్తింపు రావాలంటే ఇది చాలా చక్కని సులువైన విలువైన విధానం. ఈ మధ్య జె.ఎన్.టి.యు.కె. యూనివర్సిటీకి విశిష్ట అతిథిగా వచ్చిన అమెరికన్ కౌన్సల్ మిస్టర్ కోయిర్ క్రెడిట్ విధానంతో యూనివర్సిటీ విద్యార్థులకు చాలా మేలు చేకూరుతుంది అని అన్నారు. అన్ని రకాల విద్యార్థులకీ ఈ క్రెడిట్ విధానమే మేలు అని పేర్కొనారు.

### *ముందు ఈ క్రెడిట్స్ ఎలా ఇస్తారో చూద్దాం* :

మొదటి సంవత్సరంలో సబ్జక్టు ప్రాముఖ్యతను బట్టి థియరీ సబ్జక్టుకు 4 లేదా 6 క్రెడిట్స్ ఉంటే లేబొరేటరీ కోర్సుకు 4 క్రెడిట్స్ ఉంటాయి. 2 వ సంవత్సరం మొదటి సెమిస్టరు నుంచీ చివరిదైన 4 వ సంవత్సరం 2 వ సెమిస్టరు వరకూ గల ప్రతీ థియరీ సబ్జక్టుకూ 4 క్రెడిట్స్, లేబరేటరీ కోర్సుకు 2 క్రెడిట్స్ ఉంటాయి. ఆఖరి సెమిస్టరులో గల ప్రాజక్టుకు 12 క్రెడిట్స్, మినీ ప్రాజెక్టుకు 2 క్రెడిట్స్, సెమినార్ కు 2 క్రెడిట్స్ ఉంటాయి. ఎలక్టివ్ సబ్జక్టు ఉంటే దానికి కూడా 4 క్రెడిట్స్ ఉంటాయి. ఏదైనా సబ్జక్టులో పాస్ అయితే చాలు, దానికి నిర్ధేశించిన క్రెడిట్స్ అన్నీ పూర్తిగా వస్తాయి. మార్కుల హెచ్చుతగ్గులను బట్టి క్రెడిట్స్ లో ఏ మార్పు ఉండదు. (ఈ మధ్యన ఒక దినపత్రిక ఈ విషయమును తప్పుగా ప్రచురించడం జరిగినది). మొదటి సంవత్సరం నుండి 2 వ సంవత్సరంకు వెళ్ళాలంటే పాస్ లేదా ఫెయిల్, మార్కులు లేదా క్రెడిట్స్ వేటితోనూ సంబంధం లేదు. అటెండన్స్ ఉంటే చాలు 2 వ సంవత్సరం నుండి 3 వ సంవత్సరంలోకి వెళ్ళాలంటే రెండవ సంవత్సరము మొదటి సెమిస్టరు వరకు గల మొత్తం క్రెడిట్స్ 84 లో సగం క్రెడిట్స్ అనగా 42 క్రెడిట్స్రావాలి.

***<u>ఉదాహరణ</u>:*** I B.Tech. (ECE) లో 5 లాబలకు 5x4=20 క్రెడిట్స్, 7 థియరీలకు 36 క్రెడిట్స్ మొత్తం 56 క్రెడిట్స్ ఉంటాయి.(Applied Physics, Network Analysis and English have 4 credits each while the remaining 4 theory subjects have 6 credits each. So total credits are 4x6+3x4=36). అన్ని బ్రాంచీలకు మొదటి సంవత్సరంలో 7 థియరీలకు 5 లేబరేటరీ ప్రాక్టికల్స్కు కలిపి 56 క్రెడిట్స్ ఉన్నాయి. 2 వ సంవత్సరం మొదటి సెమిస్టర్ లో 6 థియరీ, రెండు లాబ్స్కు కలిపి 28 ఉంటే, ఆ మొత్తం 56+28=84 క్రెడిట్స్ లో 84 / 2 అంటే 42 క్రెడిట్స్ కనీసం రావాలి. అలా వస్తే మూడవ సంవత్సరం ప్రవేశానికి అర్హత పొందుతాడు. విద్యార్థి మూడవ సంవత్సరంలోకి వచ్చేలోపుల మొదటి సంవత్సరం సబ్జక్టు పరీక్షలు వ్రాయడానికి మూడు సార్లు అవకాశం వస్తుంది. మొదటి సంవత్సరంలో ఆఖరున అందరితోపాటు, ఫెయిలయితే, రెండవ సంవత్సరం మొదట్లో సప్లిమెంటరీ పరీక్ష రాయచ్చు ; అందులోనూ ఫెయిల్ అయితే తమ మొదటి సంవత్సరం జూనియర్లతో పాటు మళ్ళీ పరీక్ష రాయవచ్చు. అంటే, మూడవ సంవత్సరంలోకి రావాలంటే మొదటి సంవత్సరంలోని ఒక్కో పరీక్షలో ఉత్తీర్ణుడు అవడానికి మూడు అవకాశాలు వస్తాయి. అప్పటికీ అన్నింటిల్లోనూ ఉత్తీర్ణత సాధించనక్కర్లే. మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం 1 వ సెమిస్టరులలో గల 84 క్రెడిట్స్ లో 42 క్రెడిట్స్ (అంటే కనీసం సగం క్రెడిట్స్) సాధిస్తే చాలు. అలాగే మూడు నుండి నాలుగవ సంవత్సరానికి వెళ్ళాలంటే(అప్పటిదాకా) 3 వ సంవత్సరం మొదటి సెమిస్టరు దాకా గల 140 క్రెడిట్స్ లో 50% అంటే కనీసం 70 క్రెడిట్స్ వస్తే సరిపోతుంది. మొత్తం మీద ఇంజనీరింగు నాలుగు సంవత్సరాలలోనూ గల 224 క్రెడిట్స్ నాలుగవ సంవత్సరం లోపుల ఎన్ని సార్లైనా పోయిన పరీక్షను రాసుకుంటూ 216 సాధిస్తే చాలు. అయితే మొదటి సంవత్సరం సబ్జక్టులూ, మరియు నాలుగు సంవత్సరంలలో గల అన్ని ల్యాబ్‌లు, ప్రాజెక్టులు, సెమినారు పాస్ అయి తీరాలి.

చాలా యూనివర్సిటీలలో మొదటి సంవత్సరంలో ఎన్ని క్రెడిట్స్ (లేదా సబ్జక్టులు లేదా కోర్సులు) ఉంటే అన్నీ పూర్తి అయితేనే మూడవ సంవత్సరంలోకి ప్రవేశం కల్పిస్తారు. మన జె.ఎన్.టి.యు.కె లో అలాకాదు. ఉదాహరణకి ఒక విద్యార్థి మొదటి సంవత్సరంలో అన్ని లాబ్‌లలో పాస్ అయి, థియరీలలో ప్రతీ సబ్జక్టు మూడు సార్లు చొప్పున రాసి వాటిలో సగంపాస్ అయితే అతనికి 38 క్రెడిట్స్ వస్తాయి. రెండవ సంవత్సరం మొదటి సెమిస్టరు లోని 28 క్రెడిట్స్‌లో 4 క్రెడిట్స్ వస్తే చాలు - అంటే 2 వ సంవత్సరం 1 వ సెమిస్టర్‌లో లాబ్స్ రెండూ పాస్ అయితే చాలు మొత్తం మీద 38+4=42 క్రెడిట్స్ పొంది 3 వ సంవత్సరంలోకి వచ్చేయచ్చు. ఎలా చూసుకున్నా ఇది చాలా సులువైన, విద్యార్థికి అనువైన విధానం. అయితే విద్యార్థులు సరిగ్గా లెక్క చూసుకుని ఎన్ని క్రెడిట్స్ రావాలో లెక్క పెట్టుకుని అన్నే సబ్జక్టులు వ్రాయడం వలన వీటిలో ఏ ఒక్కటి ఫేయిల్ అయినా ఈ డిటైన్ (నిలిపివేయబడడం) అయ్యే పరిస్థితిని కొని తెచ్చుకుంటున్నారు. 100 కి 100 మార్కులు ధ్యేయంగా పెట్టుకుని ముందునించి క్రమశిక్షణతో శాస్త్రీయబద్ధంగా, ప్రణాళికా బద్ధంగా చదివితే 4 సంవత్సారాల్లో ఉన్నతశ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం కష్టతరమేమికాదు. అంతేకాక కాంపస్ ప్లేస్‌మెంటు ద్వారా మంచి ఉద్యోగంతో లేదా పై చదువులకు ప్రవేశ అర్హతలతో కాలేజీనించి బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టవచ్చు. కావున విద్యార్థి అనవసరమైన ఆందోళలనలకు లోనవకుండా, అర్థం లేని వాదనలలో పాల్గొనకుండా, ఎవరో కొంతమంది చేసిన అభూత కల్పనలకు తావివ్వకుండా, ముందు నించీ ప్రతీ రోజూ క్రమశిక్షణతో చదవండి.

పరిక్ష పేపర్ సెట్ కష్టంగా ఉంటే యూనివర్సిటీ వాల్యుయేషన్‌లో తగురీతిన ఆసెట్ పేపర్‌కు మార్కులు కలుపబడతాయి. నార్మలైజేషన్ అనే ఈ పద్ధతి వలన ప్రశ్నాపత్రం కష్టంగా ఉన్నా విద్యార్థికి నష్టం లేదు. అవగాహనలోపం వలన కొంతమంది చేసే ఊహగానాలు, గాసిప్స్‌ను పరిగణలోనికి తీసుకోవద్దని మా మనవి. ప్రతీ సమాధాన పత్రాన్ని (ఆన్సర్ బుక్‌లెట్ ని) ఇద్దరు అధ్యాపకులు విడివిడిగా వేరువేరుచోట్ల నుండి కరక్ట్ చేసి మార్కులు ఇస్తారు. మార్కుల వ్యత్యాసం 12 లేదా 12 కన్నా తక్కువ ఉంటే ఎక్కువగా వచ్చిన మార్కులనే విధ్యార్థికి ఖరారు చేస్తారు. 12 కన్నా వ్యత్యాసం ఎక్కువ ఉంటే మరోక సీనియర్ ప్రొఫెసర్ చేత విడిగా వాల్యుయేషన్ చేయించి ఆ మార్కులను ఖాయం చేస్తారు. ఇన్నీ అయిన తర్వాత విద్యార్థికి మార్కులు సరిగ్గా రాలేదని అనిపిస్తే రూ॥ 100 రుసుము కట్టి మార్కులను మళ్ళీ కౌంట్ చేయించుకోవచ్చు. అప్పటికి మార్కులు సరిగా లేవని అనిపిస్తే రూ॥ 10,000 కట్టి ఛాలెంజ్ వాల్యుయేషన్ చేసుకోవచ్చు. అప్పుడు ఆ ఆన్సర్ బుక్‌లెట్ ముగ్గురు సభ్యులు గల ఒక కమిటీ పర్యవేక్షణలో వాల్యుయేషన్ జరపబడుతుంది. ఆ ముగ్గురిలో ఒక ప్రొఫెసర్ ఆ విద్యార్థి చదువుతున్న లేదా చదివిన కాలేజి ప్రిన్సిపాల్ గారి చేత నామినేట్ చేయబడతారు. అసలు ప్రతీ ప్రశ్నాపత్రానికి డిటైల్డ్ గా స్కీమ్ ఆఫ్ వాల్యుయేషన్ ఇస్తారు. ఇందులో ప్రతీ ఒక్క ప్రశ్నకూ ఎలా జవాబు వ్రాయాలి, ఏ అంశానికి ఎన్ని మార్కులు అన్నవి చాలా స్పష్టంగా ముందే పొందుపరుస్తారు. కావున వాల్యుయేషన్‌లో అన్నీ చాలా సక్రమంగా జరుగుతాయి.అన్ని ప్రశ్నలకు వాల్యుయేషన్ జరిగిందా లేదా, మార్కుల మొత్తం సరిపోయిందా లేదా కూడా కొంత మంది లెక్చరర్లు పరిశీలన చేస్తారు.స్టూడెంట్ అభ్యర్థన మేరకు జరిగిన రీవాల్యుయేషన్ లో ఎక్కడైనా విద్యార్థికి మార్కులు నిర్దేశించిన మేరకు మార్పు జరిగిన యెడల రూ॥ 10,000 రుసుము అతనికి వాపసు చేయబడును.